తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

మంగళవారం
26 ఆగస్టు 2025

పేజీలు : 14

Follow :




# ఖర్చు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు

- రూ.175 కోట్లతో 3500 ఇండ్లు మంజూరు
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించిన మంత్రి వాకిటి



**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరూ రూపాయి ఖర్చు పెట్టనవసరం లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా 5 లక్షల రూపాయలు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లకు కేటాయిస్తోందని లబ్ధిదారులు త్వరగా ఇండ్లు కట్టుకొని నాలుగు విడతల్లో 5 లక్షల రూపాయలు తీసుకోవాలని రాష్ట్ర పాడి పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడా, యువజన, మత్స శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో 19 మంది, కాట్రేవ్ పల్లి గ్రామం లో 26, ఖానాపూర్ గ్రామంలో 12 మంది, రుద్రసముద్రం గ్రామంలో 11 మంది, పారేవుల గ్రామంలో 10 మంది లబ్ధిదారుల కు మొత్తం 5 గ్రామాల్లో 78 మంది లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ లబ్దిదారులు త్వరగా ఇండ్లు కట్టుకో వాలని, రెండో విడతలో మరికొన్ని ఇండ్లను సైతం కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై గిట్టని వారు లేని పోని ప్రచారం చేస్తారని అలాంటి వాటిని గట్టిగా తిప్పికొట్టా లని సూచించారు. ఇప్పటికే చాలా మంది లబ్ధిదారులకు తొలి విడత లక్ష రూపాయలు అకౌంట్లలో జమ అయ్యాయని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్లుగా ఒక్క ఇంటిని కేటాయించలేదని అప్పుడు ఇప్పుడు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను అందించింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, ఎ.రవి కుమార్, కోళ్ల వెంకటేష్, కావలి తాయప్ప, మార్కెట్ డైరెక్టర్లు పారేవుల విష్ణు, శాలం, నాయకులు శంషుద్దీన్, కట్టా వెంకటేష్, కావలి ఆంజనేయులు, చెన్నయ్య గౌడ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ

**మహబూబ్ నగర్, ఆగస్టు 25 (జనం సాక్షి):**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించా లన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిర, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని సోమవారం జిల్లా కలె క్టర్ సిక్తా పట్నాయక్ ప్రజలకు,అధికారులకు,ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, పర్యావర ణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియం త్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను, పి. భాస్కర్ రెడ్డి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైన్టిస్ట్ బోర్డు ఆఫీస్ హైదరాబాద్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుకున్నవాడే కాలయముడై..

- భార్యపై అనుమానంతో హత్య చేసి పెట్రోల్ తో కాల్చి మట్టుబెట్టాడు
- మహబూబ్ నగర్ జిల్లాలో దారుణం



మిగతా2లో..

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

మిగతా 14లో



## చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం



మిగతా 5లో..

# క్రీడల ద్వారా యువత రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టాలి

మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి)**

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో భాగంగా నేడు మక్తల్ కేంద్రంలో 2 కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. మక్తల్ పట్టణంలోని నల్లజానమ్మ దేవాలయం వద్ద నుంచి ప్రారంభమై ప్రభుత్వ కళాశాల మైదానంలో ముగిసిన ఈ 2కే రన్ లో తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని విద్యార్థులు, క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాక మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, సహనాన్ని పెంపొందిస్తాయి. యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపి రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టపరచాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం క్రీడా వసతులు, స్టేడియంల నిర్మాణం, టాలెంట్ హంట్ ప్రోగ్రాంలతోపాటు గ్రామీణ స్థాయిలోనూ క్రీడలకు అవకాశాలు కల్పిస్తోందని మంత్రి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, క్రీడాభిమానులు భారీగా పాల్గొన్నారు.







## ప్రజావాణికి 40 ఫిర్యాదులు

**- సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతని స్తూ త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడ్తే ఊరుకోం

**- ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 25 (జనంసాక్షి)**
విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడ్తే ఊరుకోమని, ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏబీవీపీ వనపర్తి జిల్లా కార్యాలయంలో



విలేకరుల సమావేశంలో వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం చాలా దారుణ స్థితికి చేరిందని, పేద పిల్లలకు వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు ప్రభుత్వం సమయానికి విడుదల చేయకపోవడంతో, వేలాది మంది విద్యార్థులు విద్య మధ్యలోనే ఆగిపోయే పరిస్థితులు వస్తున్నాయన్నారు. ప్రైవేట్ కాలేజీలు రీయింబర్స్మెంట్ డబ్బులు రాకపోవడంతో స్టూడెంట్స్ దగ్గర బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, చదువు పూర్తయ్యాకపై చదువులకి లేదా ఉద్యోగాలకి వెళ్లాలంటే కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారు. ఇది వారి భవిష్యత్తుతో నేరుగా ఆటలాడటమే అవుతుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే విద్యార్థి ఉద్యమం ఆగదు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జ్ఞానేశ్వర్, కార్తీక్, అనిల్, నందు, సంతోష్, సురేష్, జగదీష్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
విశ్వబంధుత్వ దినోత్సవం, రాజయోగిని దాది ప్రకాశమణి 18వపుణ్య స్మృతి దినం సందర్భంగా దేశవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరంలో భాగంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం జిల్లా నారాయణపేట స్థానిక కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వారి సౌజన్యంతో సోమవారం రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంబించారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ఆత్మరామ్ లయన్స్ క్లబ్ సభ్యులు, భీష్మరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి వారి మిత్రబృందంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సేవ కేంద్రం ఇన్చార్జి బ్రహ్మకుమారి జయ, మరికల్ సేవా కేంద్ర నిర్వాహకులు బ్రహ్మకుమారి సునీత, బికే అనసూయ, బ్రహ్మకుమారి కుమారులు పాల్గొన్నారు.



# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**టేక్మాల్, ఆగస్ట్ 25 (జనం సాక్షి)**
హైదరాబాద్ నాందేడ్ జాతీయ రహదారిపై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో



ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు. పలుమార్లు రహదారిపై యాక్సిడెంట్ల సమస్యను ప్రస్తావిస్తూ, ప్రమాదకర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు తప్పనిసరిగా నిర్మించాలని ఎన్‌హెచ్‌ఏఐకి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలోనే ఇప్పుడు నిర్మాణానికి అనుమతి లభించడం విశేషం. పరిశీలనలో ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ టెక్నికల్ బోడ దేవిలాల్, మేనేజర్ ఓ ఎం మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, పాల్గొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సమస్యాత్మక ప్రాంతాలను చూపించారు. ఎక్కడ సమస్యలు ఉన్నాయో ప్రత్యక్షంగా చూపించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలి వర్షాల కారణంగా రైతులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను పరిశీలించి వరి, పత్తి, వంటి పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటాం. నష్టాలను అంచనా వేసి, త్వరితగతిన సాయం అందించే చర్యలు చేపడతాం. అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, సీనియర్ నాయకులు మాన్ కిషన్, మల్లారెడ్డి, సత్యనారాయణ, సంగమేశ్వర్ గౌడ్, మహేష్ రెడ్డి, యూసుఫ్, మజర్, భక్తుల కిషోర్, శంకరప్ప, సేవాలాల్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆర్‌ఎం సుభవల్లి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు25 (జనం సాక్షి ):**
మెదక్ జిల్లా కోర్టులో వచ్చేనెల 13.09.2025 వ తేదీ శనివారము రోజున మెదక్ జిల్లా లోని అన్ని కోర్టలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుం దని కక్షి దారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెక్రటరీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ ఆర్.ఎం. సుభవల్లి తెలిపారు. అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రాజీ మార్గమే రాజమార్గమన్నారు.

# ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

**- రాజ్ కుమార్ రెడ్డి**

**రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యులు**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట శాఖ కార్యాలయ ఆవరణలో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో మహా రక్తదానాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు.సంస్థ చేస్తున్న సేవలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. అంతకుముందు జరిగిన పూజలో పాల్గొన్నారు.అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను రాజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారిస్ రాజ్ కుమార్ రెడ్డికి మిఠాయిలు తినిపించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీకే.జయ, బీకే.అనసూయ, ఆత్మీయులు బీకే.నరేందర్, బీకే.వెంకటేష్, రాఘునాథ్, ప్రభులింగం, బీకే.ప్రీతి, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, శివరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, మన్నె గోపాల్, అశోక్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి యువకులు చేరిక




**అచ్చంపేట రూరల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**
మండల పరిధిలోని గుమ్మంపల్లి గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీన వీడి వారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువకులు మాట్లాడుతూ గత పాలకుల ప్రభుత్వంలో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని, పేద ప్రజలకు అట్టడుగు అణాగారిన వర్గాలకు మోసం చేశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలి



**- ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన మాజీ జడ్పీటీసీ నవీన్బాసు శ్యామల**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 25(జనం సాక్షి)**
గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ నందు ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతము బిసి రిజర్వేషన్లు వెంటనే అమలు పర్చాలి, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్లను చేర్చాలి విద్య, ఉద్యోగ, ఉపాది,రాజకీయ రంగాల్లో అమలు చేయాలి అని అఖిలపక్షం ప్రజా బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి బాసు శ్యామల సంఘీభావం తెలిపారు. అనంతరం బి టి ప్రకాష్ మండల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, గంజిపేట రాజు, మధుసూదన్ బాబు, ఆతుకూరి రెహమాన్,డి.శేఖర్ నాయుడు, ఆటో మక్బుల్,వెంకటేష్ నాయుడు, రహ మతుల్లా, వినోద్ ,రజిని బాబు, వాల్మీకి,పౌర హక్కుల సంఘం సుభాన్,టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్,సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావు , అచ్చన్న గౌడు, డాక్టర్ ఇక్బాల్ పాషా, నారాయణరావు, బిఆర్ఎస్ కురువపల్లయ్య,సిపిఐ ఆంజనేయులు, నాయకులు,అఖిలపక్షం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా 'ఇందిరమ్మ' నిర్మాణాలు

**న్యాల్ కల్, ఆగస్టు 25 (జనం సాక్షి) :**
మండలంలోని హద్నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కొనసాగిస్తున్న "ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం" ద్వారా ఇండ్ల నిర్మాణాలను చేపట్టేందుకు అర్హులైన స్థానిక లబ్ధిదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. గ్రామానికి 58 ఇండ్లు మంజూరు అవ్వగా.. 40 గురు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఈ పాటికే బేస్మెంట్ లేవల్ పూర్తిచేసిన 26 గురి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి చొప్పున రూ:లక్ష మేరా వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ పేర్కొన్నారు. సోమవారం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. సాంకేతిక సమస్యల కారణంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన కొందరి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడంలో జాప్యం కొనసాగుతోంది. కార్యక్రమంలో స్థానికులు నరేష్ కుమార్, సుకూర్ మియ, తదితరులు ఉన్నారు.



## యూరియా అందించలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం : బిఆర్ఎస్



**కొమురవెల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి)**
తెలంగాణలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని, యూరియా కోసం నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. యూరియా కోసం రైతులు పర్టిలైజర్స్ దుకాణాలు, రైతు వేదిక వద్ద నిరీక్షణ చేసిన కూడా రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వేదికల వద్ద పోలీసు పహారాలో యూరియా అందించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా ప్రకారం 4.48లక్షల టన్నుల యూరియాను అందజేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్జె వెంకటేష్, బొచ్చు కిషన్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ

**సదాశివపేట ఆగస్ట్ 25(జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు సోమవారం మొక్కలను పంపిణి చేశారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలోని 2,3 వార్డులలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చెట్లను నాటితే అవి మనల్ని కాపాడతాయని, ప్రతి ఒక్కరూ వారి వారి ఇంటి పెరటిలో రెండు ముక్కలు నాటాలని అన్నారు. కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి చెట్లతోనే సాధ్యమవుతుం దన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిల సహకారంతో పట్టణ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లాల్ వాంద్ సత్యనారాయణ, జీవన్, వాజిద్, మోసిన్, చంద్రయ్య, మానయ్య, వార్డు మున్సిపల్ అధికారులు విజయ్ కుమార్, శ్యామ్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.



## కట్టుకున్నవాడే కాలయముడై..

**భార్యపై అనుమానంతో హత్య చేసి పెట్రోల్ తో కాల్చి మట్టుబెట్టాడు**

**మహబూబ్ నగర్ జిల్లాలో దారుణం**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 25 (జనం సాక్షి):**
హైదరాబాద్ బోడుప్పల్‌లో జరిగిన ఘటన మరవక ముందే ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో మరోదారుణం చోటు చేసుకుంది. ఈ నెల 21న శ్రావణి హత్యకు గురి కాగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. భర్త శ్రీశైలం పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోవడం మహబూబ్ నగర్ 2వ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం కొత్తరరాయవరం గ్రామనికి చెందిన శ్రీశైలం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోటూర్



గ్రామానికి చెందిన శ్రావణి 2014లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం కుమార్తె కొడుకు ఉన్నారు పెళ్లి ఆయున ఐదు ఏళ్లతర్వాత శ్రావని అక్క భర్తతో అక్రమ సంబంధం పెట్టుకుని ఇళ్ళు వదిలి వెళ్లి పోయింది. గత ఏడాది పిల్లలు ఉన్నారు కలిసి ఉందాము అని కలిసి ఉంటున్నారు. శ్రీశైలం హైదరాబాద్ యూసఫ్ గూడలో వెల్డింగ్ పనులు చేసుకుంటూ ఉండగా శ్రావణి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటోంది. శ్రావణిని తరచూ అనుమానించే శ్రీశైలం చేంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 20నా భార్యకు ఫోన్ చేసి సోమశిల పోయి వచ్చేందుకు ఒప్పించాడు. పథకం ప్రకారం ఈనెల 21న షాద్ నగర్‌కు వచ్చిన శ్రీశైలం మిత్రుడి బైక్ తీసుకొని మార్గామాధ్యంలో బాటిల్‌లో పెట్రోల్ తీసుకొని మహబూబ్ నగర్‌కు వచ్చాడు. రోడ్డుపై ఉండి భార్య శ్రావణి కి ఫోన్ చేసి బైక్ పై ఎక్కించుకొని పోయాడు. కొల్లాపూర్ వెళ్ళే మార్గంలో సాతాపూర్ దగ్గర దారి మార్చి యాపట్ల వెళ్లే దారిలో అడవిలోకి తీసుకు పోయాడు. అంతలోనే సీతాఫలాలు తెంచుకుందామని భార్య అనడంతో.. ఎక్కువ తీసుకుందామని అడవి లోపలికి తీసుకుపోయాడు. హత్య చేయాలని ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉండడంతో వచ్చే ముందుకు హైదరాబాద్ ఎర్రగడ్డలో కొన్న కత్తితో పెట్రోల్ బాటిల్‌తో శ్రవాణి వెనుక వెళ్ళాడు అదును చూసి గొంతుకు చున్నీ వేసి కింద పడేసి కిరాతకంగా చంపేశాడు ముఖం గుర్తుపట్టకుండా ఉండేందుకు బండ రాళ్లతో దాడి చేశాడు. చనిపోయిందనుకున్న తర్వాత వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి లైటర్ సాయం తో మృతదేహన్ని కాల్చి వేశాడు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇంటికి తిరిగి రాకపోవడంతో శ్రావాణి తండ్రి శివ 2 వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఓ వైపు శ్రావణి కుటుంబ సభ్యులు, మరోవైపు పోలీసులు నిరంతరం శ్రీశైలం కు ఫోన్ చేస్తుండడం తో ఆదివారం పెద్దకొత్తపల్లి పోలీసుల ముందుకు శ్రీశైలం లొంగిపోయాడు. పెద్దకొత్తపల్లి పోలీసులు మహబూబ్ నగర్ 2టౌన్ పోలీస్ లకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులను తీసుకొని సంఘటన స్థలానికి మహబూబ్ నగర్ పోలీసులు వెళ్లారు. అక్కడే శవ పంచనామ నిర్వహించి నిందితున్ని అదుపులోకి తీసుకున్న విచారణ చేపట్టారు. బావతో అక్రమ సంబధం పెట్టుకుందని ఇతరులతో చాటింగ్ చేస్తుందని, మరొకరితో సన్నిహితంగా ఉంటుండడానీ సహించ లేఖ హత్య చేసినట్టు నిందితుడు పోలీసులకు వెల్లడించాడు. నిందితుడు శ్రీశైలంను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండుకు తరలించారు.




## పొదుపు సంఘాల మహిళలకు సర్టిఫికెట్‌లు ప్రదానం

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 25 (జనం సాక్షి):**
బేకరిలో శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటల్ మేనేజ్మెంట్ ద్వారా స్వయం సహాయక మహిళలు బేకరి వస్తువులు బిస్కెట్‌లు, కేకులు తదితర 16 రకాల వాటిలో శిక్షణ పొందారు. నాలుగు రోజులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లను సోమవారం నాడు కలెక్టర్ అందించారు. ఈ శిక్షణలో వారు తయారు చేసిన కేక్‌ను కలెక్టర్ కట్ చేసి అధికారులకు అందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న షాపులు, వ్యాపారాలు చేసుకునేందుకు బేకరి తయారీలో పొందిన శిక్షణ తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ. నవీన్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,అదనపు పి.డి.శారద తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లకు 167 శాంసంగ్ మొబైల్ ఫోన్‌లు




**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 25 (జనం సాక్షి):**
బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు ఫేషియల్ రికగ్నిషన్ అప్ ద్వారా చేయూత పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నారు. ఫోన్ ద్వారా అప్‌లో క్యాప్చర్ చేసే ందుకు ప్రభుత్వం ద్వారా సమకూర్చిన 167 శాంసంగ్ మొబైల్ ఫోన్ లు, ఫింగర్ క్యాప్చర్ యంత్ర డివైస్‌లు కలెక్టర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్‌పిసి ఈఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్ కల్‌లో రేషన్ డీలర్ల నిరసన

**న్యాల్ కల్, ఆగస్టు 25 (జనం సాక్షి) :**
మండలంలోని రేషన్ డీలర్లకు ఐదు నెలలుగా కమిషన్ అందడం లేదని, రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ను వేరు వేరుగా కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పద్ధతిలోనే రేషన్ డీలర్ల ఖాతాలో జమ చేయాలని మండలంలోని రేషన్ డీలర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు.. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ ప్రభులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అందాల్సిన కమిషన్ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ:5000 లను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు జమీల్ హమ్మద్, మాణిక్, సుందర్, జలీల్, మాజీద్, వీరిశెట్టి, సిద్దు, ధనరాజ్, సుజాత, రఫీయోదీన్, తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**అచ్చంపేట ఆగస్టు 25 (జన్మ సాక్షి) :** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో నేడు జరిగిన పద్మశాలి ముఖ్య నాయకుల సమావేశంలో పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా పులిజాల రమేష్, కోశాధికారిగా దాసు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా పులిజాల యాదగిరి, మ్యాకల సత్య నారాయణ, కార్యదర్శులుగా గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, మరియు సభ్యులుగా రంగ రాజు, గుజ్జం పర్వతాలు, కుకుడాల శ్రీనివాసులు, మాకం సైదులు, సాక వెంకట్, క్యామ శేఖర్, దాసు సాయిబాబు, మాకం మహేష్, ఎల్లికంటి రవి, మాకం మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కోట కిషోర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు కోట దశరథం, పులిజాల శ్రీనివాసులు, వనం పర్వతాలు, గుజ్జరి నర్సింహ, పులిజాల వెంకటేశ్వర్లు, చిలువేరు ధనరాజ్, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి ఆధ్వర్యంలో నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం చేయించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అరెస్టులే

**- హద్నూర్ ఎస్సై డి.సుజిత్**



**న్యాల్ కల్, ఆగస్టు 25 (జనం సాక్షి) :** మండలంలో ఎక్కడైనా.. ఎవరైనా.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు, కేసులు, అరెస్టులు తప్పవని హద్నూర్ ఎస్సై డి.సుజిత్ హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేరకు హద్నూర్ గ్రామ శివారులోని ఓ పేకాట శిభిరంపై ఎస్సై.. పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ:3980 నగదుతో పాటు రెండు చెరవాణీలు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మండలంలో ఎక్కడైనా జూదమాడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

**- బీజేపీ సీనియర్ నాయకులు గుడికాడి లింగంగౌడ్**

**చిన్న శంకరంపేట్ ఆగస్టు 25 (జనం సాక్షి)**
మండలంలోని గజట్ల పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి నారాయణ మరణించడం తెలుసుకొని వారి కుటుంబానికి బీజేపీ సీనియర్ నాయకులు గుడి కాడి లింగాగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయంగా రూ.5000 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బాగగొని సురేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వడ్ల చంద్రమౌళి, గ్రామ భూత్ అధ్యక్షులు బండారు రవి, గిరుకల ప్రభాకర్, మంగలి యదేశ్వర్, ఉప్పలపు లింగంరాజ్, గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడుదాం

**- గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్**
**- స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్**




**రాయికోడు, ఆగస్టు 25(జనం సాక్షి)**
సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాలు కాపాడదామని మన గుండె పదిలం గుండెను కాపాడుదామని హెూప్ న్యూరో కార్డియాలజీ హాస్పిటల్ వైద్యులు రాజేష్, స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠ శాల కళాశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల కళా శాలలో సిపిఆర్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేటి సమాజంలోఎంతోమంది చిన్నపిల్లల నుంచి మధ్య వయస్కులు, వృద్ధుల వరకు వయ సుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్‌తో మరణి స్తున్నారని అన్నారు. ఒక వ్యక్తికి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న వ్యక్తులు ఆయనను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న తర్వాత సిపిఆర్ విధానాన్ని అవలంబించాలని అది ఏ విధంగా చేయాలని విద్యార్థులకు అవగా హన కల్పించారు. సిపిఆర్ విధానంపై అవగాహన ఉన్నవారు గుండె నొప్పి వచ్చిన వ్యక్తిని కాపాడి అంబులెన్స్‌లో కానీ



అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం హెూప్ న్యూరో కార్డియాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి లక్షల మందికి సిబిఆర్ విధానం ద్వారా అవగాహన కల్పించాలని వారి ప్రాణాలను కాపాడాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ మానయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు రాములు, రాచయ్య స్వామి,హెూప్ న్యూరో యాజమాన్యం టి శ్రీనివాస్ బి శ్రీనివాస్ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మంజులవాని, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ దీపిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాలకు టేబుల్స్ చైర్స్ అందజేత

**చిలప్ చేడ్, ఆగస్టు 25 (జనంసాక్షి) :**
మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక ఉన్నత పాఠశాల లకు తార అంజిరెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో పాఠశాలలకు ఏడు టేబుల్స్ 30 చైర్స్ మూడు బ్యాండ్లు ఒక ఆమ్లిఫైర్ హౌజా రెండు బాక్సులు ఒక లాప్టాప్ ఇందులో భాగంగా గ్రామపంచాయతీకి సంబంధించిన వీధిలైట్లు గ్రామానికి సరిపడా వీధిలైట్లు అందజేశారు. మొత్తం సామాగ్రి సుమారుగా రూ. ఒక్క లక్ష 30 వేల విలువగల సామాగ్రిని తారా విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాలకు డొనేట్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తార అంజిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చిలప్ చేడ్ మండల యువ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి తన పుట్టిన ఊరు అలాగే పాఠశాల బాగుండాలని మంచి మనసుతో పాఠశాల విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల పట్ల ప్రేమ అభిమానాలతో రెండు పాఠశాలలకు సంబంధించి తనకు తోచినంతలో పాఠశాలలకు టేబుల్స్ చైర్లు ఇతర సామాగ్రిని విరాళంగా ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి సహృదయం ఉన్న నాయకులు గ్రామానికి ఒక్కరు ఉంటే ఎంతో బాగుంటుందని కొనియాడారు. తారా విష్ణువర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో పాఠశాలకు విరాళంగా ఇచ్చిన సామాగ్రిని మా చేతుల మీదుగా అందియడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి యువ నాయకులను ఆదర్శంగా తీసుకొని మన







మండలంలోని పలు గ్రామాలలో యువకులు ఆదర్శంగా నిలవాలని ఎవరి గ్రామాలకు వారు ఎంతో కొంతగా ఇలా స్వచ్ఛందంగా సేవలు చేస్తే ఏ ప్రభుత్వమైన పని చేయాలని ఎదురు చూడాల్సిన అవసరం ఉండదని ఇలా ఒక్కొక్క గ్రామం తీసుకుంటే నేడు గ్రామం రేపు మండలం తర్వాత తాలూకా జిల్లా ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వారికి గ్రామాలను వారే అభివృద్ధి పథంలో చూసుకోవచ్చని ఇందుకు ఈ సమావేశానికి విచ్చేసినటువంటి నాయకులు యువ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని కొన్ని పనులు చేస్తే బాగుంటుందని సూచించారు. అనంతరం తారా విష్ణువర్ధన్ రెడ్డిని ఆవుల రాజిరెడ్డి సుహాసిని రెడ్డి శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు పాండరీ, మాజీ వైస్ ఎంపీపీ విశ్వామర స్వామి, చిట్కుల్ గ్రామ అధ్యక్షులు విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొలుసు గారి భూమయ్య, నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చార్ల సందీప్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హంసిబాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి,ఖలీల్, శ్రీనివాసరెడ్డి, సుధాకర్, అంజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఇర్ఫాన్, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తున్న సీఎం

**- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్**

**వనపర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి):** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నారని ఆల్ మైనార్టీస్ ఎంప్లా యీస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (ఆల్ మేవా) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన పదోన్నతులు ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖాద్రి మాట్లాడుతూ తెలంగాణ ఆల్మేవ ఎల్లప్పుడూ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉంటుందని పేర్కొంటూ, ఉద్యోగస్తులు తమ సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. అనంతరం పదోన్న తులు పొందిన వారికి ఘన సన్మానం చేశారు. రాష్ట్ర కోశాధికారి ఎంఏ రషీద్, కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ వసీం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హబీబ్ అబ్దుల్ రెహ్మాన్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇశ్రాత్ అలీ, పెన్షనర్ యూనిట్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా నిజాముద్దీన్, లీగల్ అడ్వైజర్ అబ్దుల్ వహాబ్, సంఘ నాయకులు షేక్ ఫరీద్ ఎండి షాలం, సయ్యద్ జలాలుద్దీన్, మహమ్మద్ మసూద్, ఎండి .సాదత్, షేక్ ముజీబ్, ఎండి. ఖుద్రతుల్లా, పర్వేజ్ అహ్మద్ పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, ఆగస్టు 25 (జనం సాక్షి)**
సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు మధ్యతర ప్రాజెక్టు నీళ్లు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని, రైతులు ఆధ్వర్యం పడవద్దని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ లోని ఎడమ, కుడి కాలువ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఆరు ఏడు సంవత్స రాలుగా మట్టితో నిండి నీరు చివరి ఆయకట్ట వరకూ వెళ్లకుండా మధ్యలో గండ్లు ఏర్పడి నీరు వృధా అవుతుందని, ముందు చూపుతో పూడికను జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో తొలగించి పూడికతీత పూర్తయినందున ఈరోజు నల్లవాగు ప్రాజెక్టులో నుండి నీటిని కుడి, ఎడమ కాలువలకు అధికా రులతో కలిసి నీటిని విడుదలచేయడం జరిగింది అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రాజెక్టు యొక్క కుడి, ఎడమ కాలువలు పూర్తిగా మట్టితో నిండి గండ్లు ఏర్పడి నీరు ప్రవహించకుండా ఎక్కడికక్కడ గళ్ళు ఏర్పడడంతో కాలువలను పట్టించుకోకపోవడంతో నీరు వృధా అయితుందని వెంటనే అధికారులతో మాట్లాడి పూడికతీయుటకు ఏర్పాటు చేసి పూడికా తీయడం వలన కొంచెం రైతులకు నీటిని వదలడం ఆలస్యమైందని ఇప్పుడు పూడిక తీయడం పూర్తయిన సందర్భంగా నీటి ప్రవాహం చివరి ఆయకట్టు వరకు నీరును విడుదల చేయడం జరిగిందన్నారు. నల్ల వాగు ప్రాజెక్టు యొక్క కుడి , ఎడమ కాలువల పూడిక తీయడం వలన రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కేవలం కాలువలను మరమ్మతులు చేసినట్టు చూపించి బిల్లులను అమాంతం దోచుకున్నారని, రైతులు ఎమ్మెల్యేతో అన్నారు. రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, మోహన్ రెడ్డి, జిత్తు రెడ్డి, మల్లొడ్డి తుకారం, జైరాజ్, కృష్ణ, బండారి సాయిలు, శ్రీనివాస్ పాటిల్ మాజీ సర్పంచ్, గుండు మోహన్,జమీల్, పురుషోత్తం, నరేందర్, రాజా గౌడ్,శ్యాంప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేశ్వర్ పాటిల్, వీరచారి, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, సంతోష్,సురేష్, నరసింహారెడ్డి, ఎం,కృష్ణ పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సిఐటియు



**సదాశివపేట ఆగస్టు 25 (జనం సాక్షి)**
సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న రానే పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ ఉచిత క్యాంటీన్, డ్రెస్ సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ కంపెనీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ కార్మికుల తో కలిసి కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించరు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రానే పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్న పనికి తగ్గ వేతనాలు రావడం లేదన్నారు. అనేక సంవత్స రాల నుంచి ఈ కంపెనీలో పనిచేస్తున్న నెలకు 12 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికకు ఎలాంటి గుర్తింపు కార్డు లేదు. కార్మికులకు అందరికీ తక్షణమే గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. డ్రెస్సు షూ ఉచిత క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మహిళా కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. సరైన మూత్రశాలలో లేవు ఫ్యాక్టరీస్ యాక్ట్ చట్ట ప్రకారం పదిమందికి ఒక బాత్రూమ్ ఉండాలన్న నిబంధనను ఈ పరిశ్రమ యజమాన్యం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. మహిళా కార్మికులపై వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ కు ఇవ్వడం జరిగింది. హెచ్ ఆర్ మేనేజర్ మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలం మల్లేశం జీ శ్రీనివాస్ పాండురంగం రవికుమార్ ప్రసాద్ జావిద్ దశరథ్ శ్రీనివాస్ కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ఖిల్లాలో సమీకృత కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిలుగా పాల్గొనున్న ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, డిసిసిబి చెర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి**



**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 25 (జనం సాక్షి)**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ప్రక్కన నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డ్‌ను స్థానిక ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఘనంగా ప్రారంభోత్సవం జరుగుతుందని సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి సోమవారం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వనపర్తి పరిధిలో గల మండల కేంద్రంలోని వే సైడ్ మార్కెట్ నిర్మించడం జరిగిందని, ఈ మార్కెట్ యార్డ్ ద్వారా చిరు కూరగాయలు అమ్ముకునే వారికి స్థిరమైన ఒక అడ్డ ఉంటుంది ఇన్ని రోజులు ప్రధాన రోడ్లపై ఇరువైపులా చిరు వ్యాపారాల వారు వ్యాపారం చేసుకునే వారు రోడ్లపై కూరగాయలు అమ్ముకునే వారి నుండి ప్రయాణికులకు,బాటసారులకు చాలా ఇబ్బంది ఉండేది ఇక వారి కష్టాలు దూరం కాబోతున్నాయి అని అన్నారు. దాదాపు 90 స్టల్ కు పైగా నూతన మార్కెట్ యార్డ్‌లో నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవంలో స్థానిక రైతు సంగల నాయకులు,రైతులు, నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఎస్సి,ఎస్టీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు ప్రజలు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.







## నూతన ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, ఆగస్టు 25 (జనం సాక్షి)**
పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నూతన ప్రభుత్వ గవర్నమెంట్ ప్రైమరీ హైస్కూల్ అచ్చంపేట ఎమ్మెల్యేడాక్టర్ వంశీకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు విద్య గురించి క్లుప్తంగా వివరించారు. చదువుతూనే భవిష్యత్తులో బాగుంటాయని రాబోయే తరాలకు మార్గదర్శిగా నేటి విద్యార్థులు నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా విద్యాధికారి రమేష్ ఎంఈఓ జీవన్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి తిరుపతయ్య గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

**నారాయణపేట ఆగస్టు25 (జనం సాక్షి):**



మండల పరిధిలోని కోటకొండ నరసాచలంలో వెలసిన శ్రీభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీరఘుప్రేమ తీర్థుల ఉత్తరారాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి నిర్మాల్యం, పంచామృతాభిషేకం, విశేష వ్ ు ష్ాప్ ల ం క ా ర ణ , మహామంగళహారతి, పల్లకి సేవ, సర్వసేవ, మహానైవేద్యం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ పల్లకి సేవ నిర్వహించారు. ఉత్తరాది మ ఠానికి చెందిన విద్వాన్ వాది రాజాచారి, మక్తల్ రాఘవేంద్రాచార్యులు శ్రీరఘుప్రేమ తీర్థుల మహిమలను కొనియాడారు. అధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ప్రభంజన్రావు, సీతారామారావు, శ్రీపాద్కులకర్ణి, భీంసేన్, జనార్ధన్రావు, పద్మనాభరావు, భరత్, శ్రీనివాస్, రాము, ప్రకాశ్, పేట శక్తిపీఠం వ్యవస్థాపకులు డాక్టర్. స్వామి శాంతానంద్ పురోహిత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి)**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 2025-26 మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలుకుతూ కళాశాల గురించి వివరిస్తూ కళాశాల అందిస్తున్న సదుపాయాలను అధ్యాపక బృందం పనితీరును కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాప కులు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శి ంచిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, అధ్యాపకులు హరిచంద్ర, తిరుపతి, నర్సోజి, జాంగీర్, రమేష్ గౌడ్, లింగప్ప, మహేష్, బాలరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి): ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 ఫిర్యాదులను అందుకున్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లా డి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశిం చారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్క రించే విధంగా కృషి చేస్తు న్నామని అన్నారు.పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబ ంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాదలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ



నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): పండుగలను కుల మతాలకు అతీతంగా శాంతియుతంగాజరుపుకోవాలని నారాయణపేట సిఐ శివశంకర్ సూచించారు జిల్లా యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో హిందూ ముస్లిం మత పెద్దలు అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని నారాయ ణపేట సీఐ శివశంకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో, హిందూ ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కేతకి హుండీ ఆదాయం రూ.34.88 లక్షలు

ఝరాసంగం, ఆగస్టు 25(జనం సాక్షి): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 32 రోజులకు గాను రూ. 34 లక్షల 88 వేల 120 రూపాయల (34,88,120) ఆదాయం వచ్చింది. తెలు గు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో స్వామి వారి హుండీలో వేసిన నగదు, నాణేలు లెక్కించారు. భక్తులు సమర్పించిన బంగారు వెండి ఆభరణాల ను తిరిగి హుండీ లోనే వేశారు. నరసింహ సేవాసమితి హైద రాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, లెక్కింపులో పాల్గొన్నారు.హుండీ లెక్కింపు పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ అధికారి రంగారావు ఉన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు,కే.మల్లయ్య స్వామి, మల్లన్న పటేల్, నవాజ్ రెడ్డి, మల్ శెట్టి, మల్లప్ప,ఝరాసంగం ఎస్.ఐలు క్రాంతి కుమార్ పాటిల్, నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# సీజనల్ వ్యాధుల వల్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి): సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైరిస్క్ నాన్ ప్రైమీ, ప్రైమి, ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈడీడీ క్యాలెండర్‌లో పూర్తి వివరాలు వాటి సంఖ్యలతో సహా నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో జరిగే ప్రసవాల వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోజువారి ఓపీ వివరాలను అడిగి ఎక్కువగా ఎలాంటి రుగ్మతలతో వస్తున్నారని డాక్టర్‌ను ప్రశ్నించగా రోజు 100 నుంచి 120 మంది వివిధ రకాల రుగ్మతలతో వస్తారని కలెక్టర్ కు తెలిపా రు. ప్రస్తుతం ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని కలెక్టర్ సూచించా రు. ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో వైద్య పరీక్షలు చేసుకుని ఆసుపత్రి బయట బస్సు కోసం ఎదురు చూస్తున్న ఓ వృద్ధురాలిని గమనించిన కలెక్టర్ ఆ వృద్ధు రాలికి ఎలాంటి వైద్య పరీక్షలు చేశారని లోపల ఉన్న వైద్యురాలిని బయటికి పిలిచి మరీ వాకబు చేశారు. వృద్ధురాలికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని కలె క్టర్ సూచించారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ సాయి లక్ష్మి, డాక్టర్ ఐశ్వర్య తదితరులు ఉన్నారు.

## కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో ఆగస్టు 25 జనంసాక్షి: పీర్లగుట్ట వద్ద రూ. 1.25 కోట్ల యం.పి. లాడ్ నిధులతో నిర్మిస్తున్న కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ యం.పి లాడ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణం నవంబర్ చివరి వారం వరకు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేవని అందువల్ల త్వరగా పనులు పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు వరకు ప్రస్తుతం మంజూరు పొందిన ఈ వసతి గృహానికి భవిష్యత్తులో మరో అంతస్తు నిర్మించే విధంగా చూస్తామని తెలిపారు. మొత్తం 8 విశాలమైన గదులతో పాటు రెండు పక్కల మరుగుదొడ్లు నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులో కలిపి 120 మంది విద్యార్థులు వసతి ఉండే విధంగా నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, పంచాయతీరాజ్ డి.ఈ శ్రీనివాసులు, ఆర్.ఐ. మధు, మహిళా వసతి గృహ ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ముఖ చిత్ర గుర్తింపు ద్వారా సామాజిక పింఛన్లు



వనపర్తి బ్యూరో ఆగస్టు 25 (జనంసాక్షి) వనపర్తి జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇచ్చే సామాజిక పింఛన్లు ఇక నుండి ముఖ చిత్ర గుర్తింపు ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఛాంబర్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ముఖ చిత్ర గుర్తింపుకు 74 సెల్ ఫోన్లను కలెక్టర్ తన చేతుల మీదుగా అందజేశారు. వనపర్తి జిల్లాలో వృద్ధాప్య, ఒంటరి మహిళలకు, చేనేత తదితర సామాజిక పింఛన్లు మొత్తం 71 వేలపై చిలుకు మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకుంటుండగా దాదాపు సగం మందికి ప్రతి నెల నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండగా మిగిలిన దాదాపు 32 వేల మంది పింఛనుదారులకు165 గ్రామ పంచా యతీల్లో పోస్టాఫీసులలో పింఛను ఇస్తున్నారు. ఈ 165 గ్రామ పంచాయతీల్లో కొంత మంది పింఛను దారులకు ఆధార్ కార్డు ప్రకారం వెలి ముద్రల గుర్తింపు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుండి సెల్ ఫోన్‌లో ప్రత్యేక యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ చిత్ర గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేయనున్నారు.ఇక నుండి వెలి ముద్రల గుర్తింపు ఇబ్బంది లేకుండా ముఖ చిత్రం గుర్తింపు ద్వారా పోస్టాఫీసుల్లో పింఛన్లు ఇవ్వనున్నారు. దీనికోసం సోమవారం పోస్టాఫీస్ అధికారికి 74 ముఖ చిత్ర గుర్తింపు చేసే సెల్ ఫోన్లను కలెక్టర్ అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ప్రభాకర్, పోస్టాఫీస్ సిబ్బంది ఉన్నారు.

# సుధాకరాచారికి జయశంకర్ ఉపాధ్యాయ పురస్కారం



వనపర్తి,ఆగస్టు25 (జనంసాక్షి): వనపర్తి పట్టణానికి చెందిన కవి,పండితులు బస్వోజు సుధాకరాచారికి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఉపాధ్యాయ పురస్కారాన్ని వేదాస్ సంస్థ నిర్వాహకులు ప్రదానం చేసారు. తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని వేదాస్ సంస్థ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో బస్వోజు సుధాకరాచారి ఉపాధ్యాయ రంగంలో, సాహిత్య పరంగా,పద్యానికి పూర్వ వైభవం తీసుకురావడానికి చేస్తున్న కృషికి గాను ఆచార్య జయశంకర్ సార్ ఉపాధ్యాయ పురస్కారాన్ని సంస్థ ప్రతినిధులు సిగాజి సంతోష్ కుమార్, నాగాచారి,హైకోర్ట్ విశ్రాంత జడ్జ్ చంద్రకుమార్, కౌలె జగన్నాథం, బిసి జెఎసి అధ్యక్షులు కుందారం గణేశ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా ప్రదానం చేసారు. ఈ సందర్భంగా సుధాకరాచారిని పలువురు సాహితీ వేత్తలు, ఉపాధ్యాయులు ,ప్రముఖులు అభినందించారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపయ్యను పూజిస్తాం

## - మట్టి వినాయకుల పంపిణీ







**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 25 (జనం సాక్షి)** మట్టి గణపతే మహా గణపతి అన్న నినాదంతో.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి మా ఇల్లు - స్వచ్ఛంద సేవా సంస్థ, సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేస్తున్న ఉచిత మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి టిజి ఐఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించినట్టయితే పర్యావరణాన్ని కాపాడినవారవుతారని, ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్‌ని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. మా ఇల్లు సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్ వివరిస్తూ గత 17 సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలకు దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా 100 రోజులు మంజీరా నీటినీ ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మ్యాడమ్ రాధాకిషన్, జూలకంటి బుచ్చిలింగం, కటుకం విజయ్, కొంపల్లి విద్యాసాగర్, అనుముల సంతోష్, నామా భాస్కర్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, ఆమేటి మహేందర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల పాండురంగం, రాచర్ల ప్రసాద్, దాచేపల్లి రవీందర్, డాక్టర్ రాధాకృష్ణ, ఆమెటి కృష్ణ, చంద్రిక కరుణాకర్, సుధాకర్, గంగేరి శ్రీహరి, బుస్సా శ్రీనివాస్, గాదె శివకుమార్, చంద్ర శేఖర్, గుండా సత్యనారాయణ, గెల్లి వెంకటేశ్వర్లు, వినాయకులను తయారు చేసిన కాశీపూర్ కు చెందిన రమేష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్, ఎస్పీకి మట్టి వినాయకుల అందజేత**

**సంగారెడ్డి, ఆగస్టు 25 (జనం సాక్షి)** వినాయక చవితి సందర్బంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ లో విత్తన గణపతిని కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో, జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఇతర అధికారులకు సోమవారం విత్తన గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా మునిపల్లి మండలం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో మట్టి వినాయకులను అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని కోరారు.

## తక్షణమే ఫిర్యాదులను పరిష్కరించండి

### - వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు



**వనపర్తి క్రైమ్ ఆగస్టు 25 జనంసాక్షి :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాల ని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను రక్షించాలి

### కళాశాల తరలింపు ఆలోచన మానుకోవాలి

### ప్రభుత్వ కళాశాల మైదానంలోనే నూతన కళాశాల భవనం నిర్మించాలి

### మినీ స్టేడియం నిర్మాణానికి వేరే చోటు కేటాయించాలి



**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి)** మఖ్తల్ పట్టణంలోని స్థానిక స్వామి వివేకా నంద చౌరస్తాలో ఎబివిపి నాయకులు ప్రభు త్వ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారం కోసమై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని అత్యధిక విద్యార్థులు చదువుతున్న కళాశాల గా మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పేరుంది. కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మాత్రం సమస్యల వలయంలో ఉన్నది. ఈ విషయం పై ఉన్నతాధికారులకు, కలెక్టర్ కు, తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కూడా పలుమార్లు వినతి పత్రం అందచేసిన నేటికి కూడా ఆ సమస్యలు తిరలేకపోవడంపై ఎబివిపి నాయకులు కళాశాల విద్యార్థులు సమస్యలపై ఇంకా పరిష్కారం చెందకపోవడం ఎబివిపి ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగిందని తెలి పారు. అయితే ప్రభుత్వ జూనియర్ కళాశాల తరలింపుపై ఎలాంటి స్పష్టత లేక పోవడం అటు విద్యార్థులకు మౌలిక వసతులు లేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. విద్యార్థుల కళాశాల సమస్యలు పరిష్కరించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అంజి రెడ్డి, ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్, జిల్లా కన్వీనర్ నరేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులు ఇందు, విజయలక్ష్మీ, అభి, ఆనంద్, శివ, రంజిత్, సాయి, నవీన్, నాని, మీనాక్షి, అక్షర, నవిత, వసుంధర కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



**మక్తల్, ఆగస్టు 25 (జనంసాక్షి) :** మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నందిని నగర్, ఎల్బీ కాలనీ, ఆనంపల్లి వీధి, శ్రీరాం నగర్, ఆజాద్ నగర్ కాలనీవాసులు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. గతంలో పట్టణ శివారులోని తిరుమలయ్య చెరువులో ఖననం చేసే వారమని, అయితే చెరువు పూర్తిగా నిండి ఉండటం, స్థలాభావ సమస్యల కారణంగా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోచోట స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి సాధ్యమైనంత త్వరగా స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, శాలంబిన్ ఉమర్, ఎ.రవి కుమార్, బోయ వెంకటేష్, టివి9 వెంకటేష్ ,బోయ నరసింహ, మీస్కిన్ నాగరాజ్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షుడు రమేష్ 5వ వర్ధంతి

### - ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**ఉప్పునుంతల జనం సాక్షి :** కాంగ్రెస్ పార్టీ యూత్ మండల మాజీ అధ్యక్షుడు తోల రమేష్ యాదవ్ ఐదో వర్ధంతి మండల పరిధిలోని రాయిచేడి గ్రామంలో సోమవారం నిర్వహిం చారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొల రమేష్ యాదవ్ చనిపోవడం పార్టీకి తీరని లోటని నేటికీ ఆయన చనిపోయి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాయిచేడి గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందని అన్నారు. అచ్చంపేట వివేక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మాజీ సర్పంచ్ కట్ట సరిత రాయి చేడు మాజీ సర్పంచ్ బాలింగం యాదవ్ అనంతరెడ్డి డాక్టర్ కళ్యాణ్ సాగర్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూరి రెన్నయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెడమోని భాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనందు, యువ నాయకులు మండలి శివ, గోడుగు నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో యూరియా అందడం లేదు : బిజెపి



**కొత్తపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి) :** కొత్తపల్లి మండల పరిధిలోని రైతులకు యురియా సకాలములో అందడం లేదని ఇందు కోసమై సోమవారం బిజెపి మండల పార్టీ తరఫున యూరియా సప్లై గురించి తాసిల్దార్ జయరాములు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కేశవరెడ్డి, ఉప అధ్యక్షులు రవి గౌడ్ మండల సోషల్ మీడియా రవి ముదిరాజ్, బాలు, బి శ్రీను కార్యకర్తలు తాసిల్దారుని సకాలంలో యూరియా అందేలా చూడమని కోరారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**న్యాల్ కల్, ఆగస్టు 25, (జనం సాక్షి) :** మండలంలోని టేకూర్ గ్రామంలో ఓ పేకాట శిబిరంపై హద్దునూర్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. సోమవారం రాత్రి ఎస్సై డి.సుజిత్.. పోలీస్ సిబ్బందితో కలిసి విశ్వసనీయ సమాచారంతో దాడి చేశారు. జూదమాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ:5745 నగదు తో పాటు 2 చరవాణీలు,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మండలంలో ఎక్కడైనా జూదమాడితే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఎరువుల దుకాణాల తనిఖీలు



**ఝరాసంగం,ఆగస్టు 25 (జనం సాక్షి):** ఝరాసంగం మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. సబ్ ఇన్స్పెక్టర్ పాటిల్ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం సంయుక్తంగా యూరియా నిల్వలపై పరిశీలనలు చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు యూరియా ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని సూచించారు. ఎరువుల నిల్వలు, ధరల వివరాలు తప్పనిసరిగా రోజువారీగా స్టాక్ బోర్డు పై ప్రదర్శించాలి అని ఆదేశించారు.అధిక ధరలకు అమ్మకాలు జరిపినట్లయితే, సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించారు.

## వెల్టూర్ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి

- కాంగ్రెస్ యువనేత గుద్దతి బాలరాజు



**ఉప్పునుంతల జనం సాక్షి :** మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ అయిన వెల్టూర్ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుద్ధతి బాలరాజు ప్రభుత్వాన్ని సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటికీ నుండి ఇప్పటి వరకు సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వేషన్‌కీ రాలేదని వారు గుర్తు చేశారుగ్రామంలో సామాజిక వర్గపరంగా చూసిన దళితుల ఓట్ల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం దురదృష్ట కరమని తెలియజ శారు. మండలంలో చుట్టుపక్కల అన్ని గ్రామాలకు ఎస్సీ రిజర్వేషన్ వచ్చినప్పటికీ వెల్టూర్ గ్రామానికి రాకపోవడం గమనార్హం అని అన్నారు. అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని వెల్టూర్ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ కీ కేటాయించాలని వారు కోరారు.

## బీపీ మండల్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలి



**జడ్చర్ల, ఆగస్టు 25 (జనంసాక్షి):**
బీసీ రిజర్వేషన్ ప్రదాత బిందే శ్వరి ప్రసాద్ మండల్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని జడ్చర్ల ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బీపీ మండల్ 107వ జయంతిని సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిగ్నల్ గడ్డ చౌరస్తాలో బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, వడ్లని శేఖర్ యాదవ్, జక్కా చంద్రమోహన్, జహంగీర్ పాషా, రఘుపతి రెడ్డి, ఉమా శంకర్ గౌడ్, ఇంతియాజ్, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మాజీ పార్లమెంటు సభ్యులు సంఘసంస్కర్త, బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ కమిషన్ నివేదిక ఆధారంగానే ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 27శాతం రిజర్వేషన్ అమలవు తున్నాయని, మండల్ కమిషన్ నివేదికను సంపూర్ణంగా పార్లమెంట్ లో అమలు చేసి విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో జనాభా దామాషా నిష్పత్తిన సమానవాట కల్పించాలని కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండల్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నిరంజన్, నరసింహులు, విజయ్ కుమార్, శేఖర్, రాఘవేందర్, అంజి, నాగేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- ముగిసిన లక్ష బిల్వార్చన శ్రావణమాస భజన కార్యక్రమం

**రాయికోడు ఆగస్టు 25 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం చైర్మన్ సతీష్ కులకర్ణి కార్య నిర్వాణ అధికారి శివ రుద్రప్ప పలువురు ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా స్వామివారికి అభిషేకం,అలంకరణ,ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. నెల రోజులుగా నిర్వహిస్తున్నటువంటి లక్ష బిల్వార్చన కార్యక్రమం ముగించారు ఈ సందర్భంగా రాత్రంతా ఆలయంలో వివిధ గ్రామాల కళాకారులచే బజన భక్తులచే భజన కీర్తనలు నిర్వహించారు తదుపరి అన్నప్రసాదా వితరణ గావించారు,అనంతరం ఆలయ సన్నిధిలో సోమవారం శ్రావణమాసం భజన సమాప్తి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ఎరువుల కొరత తీర్చాలని విఘ్నేశ్వరుడి పతిమకు వినతి

**వినూత్న నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే**



**మెదక్, ఆగస్టు 25 (జనం సాక్షి):**
హవెలిఘనపూర్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి విఘ్నేశ్వరుడి ప్రతిమకు రాష్ట్రంలో ఎరువుల కొరత తీరాలని కోరుకుంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత తీర్చడంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు విఫ్లవం అయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు నాయకులకు బుద్ధి రావాలని విఘ్నేశ్వరుడికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్‌లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి,నాయకులు అంజాగౌడ్, కిష్టయ్య, మేకల సాయిలు, రామ చంద్రారెడ్డి, సతీష్ రావు, జీవన్ రావు, గంగ. నరేందర్, రంజా, శ్రీనివాస్, సత్యం గౌడ్, లక్ష్మీ నారాయణ, లింగారెడ్డి, కిషోర్, మోహన్ నాయక్, హనుమంత్ రెడ్డి, స్వామి నాయక్, రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు విడుదల చేస్తామని ఎమ్మెల్యే హామీ



**శ్రీరంగాపూర్ ఆగస్టు 25 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టుటకు ఎమ్మెల్యేని హైదరాబాదులో క్యాంపు కార్యలయంలో కలిసి ఎస్టిమేషన్ కాపీని ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డికి పలువురు జర్నలిస్టులు సోమవారం అందజేశారు. ఎమ్మెల్యే ప్రెస్ క్లబ్‌కు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ కన్వీనర్ నిరుగంటి వెంకటేష్ గౌడ్, రంగస్వామి నాయుడు శివసాగర్, నరేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులందరూ ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని ఇచ్చిన శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మాజీ వినీల రాణి కుర్మయ్య మేము అడిగిన తక్షణమే స్పందించి మాకు గ్రామ కంఠంలో ప్రెస్ క్లబ్ స్థలం కేటాయించి తీర్మానం ఇచ్చిన మాజీ సర్పంచ్ వినీల రాణి కుర్మయ్యకు కూడా ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ అభినందనలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి విద్యా శిక్షణకు ఉపాధ్యాయుడు ఎంపిక




mode from 27.08.2025 to 10.09.2025 on Ro
on in line with NEP 2020 Programme - deputa
Issued.
lings Re.No.384/"SCERT/B-1/C&T/2023, (Dated
ector, SCERT, Telangana, Hyderabad.
&&&
SCERT, Hyderabad, Telangana has informed th
teacher) teachers who are teaching classes I to V
on programme in line with NEP- 2020 in
.2025 on Role of Puppetry in Education in
Regional Centre, Hawala Khurd, Badgaon, Uda
above the Director, SCERT, Hyderabad, Telang
elow teachers to attend the orientation on
h NEP 2020 Programme at CCRT Regional Ce
ajasthan from 27.08.2025 to 10.09.2025.
tesh, SGT, MPPS Uppununthala(Boys), MP. Up
aramarao SGT MPPS Jidipally Thanda MP. Kalw
EO Uppununthala & kalwakurthy is instru
2025 and instruct to attend the orientation on
NEP 2020 Programme at CCRT Regional Ce
ajasthan from 27.08.2025 to 10.09.2025.

**ఉప్పునుంతల, జనం సాక్షి :**
జాతీయ స్థాయి విద్యా శిక్షణకు ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్ ఎంపికవ్వడంతో వారిని తోటి ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థినీలు శాలువా బుక్కెళ్ళతో సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయ్ పూర్, సిసిఆర్టీ లో జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బోధనను ఆసక్తిగా మార్చుటకు విద్యలో పప్పెట్రి పాత్ర అనే అంశము పైన ఆగస్టు 27 నుంచి సెప్టె ంబర్ 10 వరకు 15 రోజుల పాటు జాతీయ స్థాయి విద్యా శిక్షణకు వెల్లడానికి పాఠశాల నుంచి రిలీవ్ అవుతున్న సందర్భంగా ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గాజుల వెంకటేష్ ను పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ శిక్షణ కార్యక్రమానికి 10 మంది ఉపాధ్యాయులు హాజరవుతున్నారని, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, హైదరా బాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారుల సమావేశంలో బెస్ట్ టీచింగ్ ప్రాక్టీసెస్ పైన చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా వీరిని ఎంపిక చేశారని అన్నారు. తల్లిదండ్రుల సహకారం, వీటి కోసం సోషల్ మీడియా ను ఉపయోగించడం, పాఠశాల వెబ్సైట్, యూట్యూబ్ చానల్, వాట్సప్ గ్రూపు మొ.న అన్ని అంశాలను జాతీయ స్థాయి వేదికపైన వివరిస్తానని, అదేవిధంగా ఈ శిక్షణలో బోధనను ఆసక్తిగా మార్చుటకు పప్పెట్రీ/ బొమ్మల పాత్ర, మెలకువలు, బోధనా పద్ధతుల గురించి తెలుసుకొని ప్రభుత్వ పాఠ శాలల బలోపేతానికి, అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు చందన సంగీత విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పెద్దమందడి బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలి




**- బిజెపి నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 25 (జనంసాక్షి)**
వనపర్తి పెద్దమందడి బీటీ డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని,బిజెపి నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పెద్దమందడి మండల బిజెపి అధ్యక్షులు ముప్పూరి చెన్నయ్య అధ్యక్షతన వనపర్తి నుండి పెద్దమందడి బీటీ డబుల్ రోడ్డు పనులు, మండలంలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని బస్టాండు నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్‌కి మెమోరాండం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ వనపర్తి శాసనసభ్యులు సొంత మండలం పెద్దమందడికి, వనపర్తి నుండి బిటి డబుల్ రోడ్డు పనులకు రూ.40 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, ముఖ్యమంత్రి పర్యటనలో శిలాఫలకాలు వేయించి, నేటికీ సంవత్సరం కావస్తున్న పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మేగా రెడ్డి వెంటనే స్పందించి పెద్దమందడి మండలంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని,లేనిపక్షంలో బిజెపి జిల్లా పార్టీ సహకారంతో పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి పెద్దమందడి మండల ఇన్చార్జి బి శ్రీశైలం మండల స్థానిక ఎన్నికల మండల జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెద్దిరాజు పి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కాపు శివారెడ్డి జిల్లా కార్యదర్శి కావలి తిరుపతయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి స్వాతి రెడ్డి బాబన్న బాలరాజు అశోక్ రాము మండల ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రెడ్డి యువ మోర్చా అధ్యక్షులు రుక్మారెడ్డి గిరిజన మోర్చా నాయకుల కిషన్ పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు

- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల నడిగడ్డ, ఆగస్టు 25 (జనం సాక్షి)

విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు హెచ్చరించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తరుణంలో జిల్లాలో ర్యాగింగ్ నియంత్రణపై జిల్లా ఎస్పీ ఓ ప్రకటన చేస్తూ విద్య సంస్థల యాజమాన్యంకు పలు సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల పై ప్రత్యేక పరివేక్షణ వుండాలని అన్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని అందుకు పోలీస్ యంత్రంగం



కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకు 24గంటల హైల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని, విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు,అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని,ఎవరైన పాల్పడితే గుర్తైతే తక్షణమే ప్రిన్సిపాల్ లేదా యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని, ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తుపై మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది, విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసినప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని తెలియజేసారు.ఒక విద్యార్థిని ఇంకో విద్యార్థి ఎవరైనా అవహేళన చేసిన, అవమానంగా మాట్లాడిన,ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670306 సమాచారం అందించాలని అన్నారు. ఈ విధంగా సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (జనం సాక్షి)

సోమవారం సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భ ంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని , నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు.





ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువుకి రెండు వైపుల మెయిన్ గేట్ల నిర్మాణం తగదు : బీఆర్ఎస్

కాంగ్రెస్ నాయకుల అనాలోచిత చర్యలు మానుకోవాలి

వనపర్తిఆగష్టు25జనంసాక్షి : మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణానికి శోభను కలిగించడంతో పాటు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిం చడానికి నిర్మించిన నల్లచెరువు ట్యాంకుబండ్‌కు రెండు వైపుల మెయిన్ గేట్లు నిర్మించడం తగదని పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ మున్సిపల్ అధికారులు నల్లచెరువుపై వాహనాల రాకపోకలు జరగకుండా రెండు వైపుల రోడ్డుకు అడ్డంగా గేట్ల నిర్మాణం చెయ్యడానికి టెండర్లను పిలిచి,అట్టి పనిని ప్రారంభించడం ప్రజా వ్యతిరేక చర్యలకు నిదర్శనం అన్నారు. గత 20 నెలలుగా వనపర్తిలో అభివృద్ధి పనులను పక్కన పెట్టిన కాంగ్రెస్ నాయకులుప్రజా జీవనానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నల్ల చెరువు కట్టకు ఈ మెయిన్ గేట్లు లేకుంటేనే ట్యాంక్ బండ్ ఎంతో శోభాయమానంగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ట్యాంక్ బండ్ కట్టను వెడల్పు చేసి, సుందరీకరణ చేసి, భారీ వాహనాలు వెళ్ళడానికి సిసి డబల్ రోడ్డుని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాయంలో వేయడం జరిగిందని, దీనితో వనపర్తి పట్టణంలోని భారి ట్రాఫిక్ రద్దీ రిత్యా గోపాల్పేట్ - ఘణపురం వెళ్ళే రోడ్డుకు బైపాస్లో వెళ్ళడానికి ఇట్టి రోడ్డును డిజైన్ చేసి గత ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇట్టి రోడ్ పై భారి వాహనాలు వెళ్ళరాదంటూ నల్ల చెరువు ట్యాంకుబండ్ రోడ్డుకు అడ్డంగా గేట్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మరమతుకు భూమి పూజ చేయడం అనాలోచిత చర్యలని వెంటనే ఈ పనులను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు విన్నవించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నాగన్న యాదవ్, కంచె రవి,ఉంగ్లం తిరుమల్, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట శీను, తోట శీను, లక్ష్మన్ గౌడ్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడి యంలో రూ. 26.60 లక్షలతో చేపట్టే గ్రౌండ్ లెవ లింగ్ ,అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులకు సంబం ధించిన నిధులను యూని యన్ బ్యాంక్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట క్రీడలకు, క్రీడాకారులకు నిలయమని, ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థా యిలో తమ క్రీడా ప్రతిభను చాటారని తెలిపారు. క్రీడల శాఖ మంత్రిగా మన జిల్లాకు డాక్టర్ వాకిటి శ్రీహరి ఉన్నారని, రాబోయే రోజుల్లో క్రీడలకు మహర్దశ వస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, పీఆర్ ఈఈ హీర్యా నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్, డివైఎస్ఓ వెంకటేష్, పిడి సాయినాథ్ బాల రాజ్ అక్తర్ పాషా,దత్తు రావు, కాంగ్రెస్ పార్టీ నగర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**సరదాగా ఖోఖో ఆడిన ఎమ్మెల్యే**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ



స్టేడియంలో సోమవారం అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మైదానంలో పాఠశాల విద్యార్థినులతో కలిసి ఆటవిడుపుగా సరదాగా కాసేపు ఖో-ఖో ఆట ఆడి విద్యార్థినిలలో ప్రోత్సాహాన్ని నింపారు. ఆట లో క్రీడా స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే చివరి వరకు అవుట్ కాకపోవడం గమనార్హం.

## తాగుడుకు బానిసై భార్యను హత్య చేసిన భర్త

మిడ్జిల్ ఆగస్టు 25(జనం సాక్షి)



తాగుడుకు బానిసై భార్యను హత్య చేసిన సంఘటన మండలంలోని బైరంపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ మండల లోని బైరంపల్లి గ్రామానికి చెందిన బండారి బుచ్చయ్య(52) తన కొడుకు గణేష్ కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో త్రాగుడుకు బానిసై తరచు తాగి భార్య బలమనితో గొడవ పడుతుండేవాడు. సోమవారం మధ్యాహ్నం అందాద 12 గంటల సమయంలో తాగడానికి డబ్బులు కావాలని అడగగా భార్య ఇవ్వకపోవడంతో ఆవేశంతో విచక్షణ కోలిపోయి గొడ్డలితో మెడ పై నరికి చంపాడు. కూతురు మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## స్నేహితురాలికి ఆర్థికసాయం



**వెల్దండ ఆగస్టు 25 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన శ్రీశైలమ్మ భర్త రాజు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసు కున్న 2008-2009 సంవత్సరం 10 వ తరగతి స్నేహితులు అందరూ కలసి తమకు తోచినంత డబ్బు ఇచ్చి రూ.27,100 ఇవ్వడం జరిగింది. దీని ద్వారా తమ చిన్న నాటి స్నేహితురాలికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మట్ట సాయిబాబు గౌడ్, గంగపురం యాదగిరి, బొడ్డుపల్లి శ్రీకాంత్, జంగయ్య, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# టై, బూట్లు బెల్టులు పంపిణీ

- దాత తరుణ్ రెడ్డిని అభినందించిన గ్రామస్తులు

మానవపాడు, ఆగస్టు 25 (జనం సాక్షి)

మానవపాడు మండల పరిధిలోని.. సోమవారం పెద్ద అందలపాడు గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యంగ్ టర్క్స్ సంస్థ ఆధ్వర్యంలో.. తరుణ్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు, టై, బెల్టు, బూట్లు అందరికీ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శివప్రసాద్, ఎంపీడీవో రాఘవ పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థులకు ఎంతో ప్రేమ కలిగిస్తాయని ఇందుకు ప్రోత్సహించిన తరుణ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలు ఎంతో ప్రతిభ కలవారని ఇలాంటి సహకారాలు గ్రామస్తుల నుండి దాతలు అధిక సంఖ్యలో ముందుకు రావాలని మీ సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా దాత తరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలకు ఇంకా ఏవైనా అవసరాలకు తన సహ కారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాస్ రెడ్డి, సిడిపిఓ సుజాత, ఈశ్వర్, గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, యుగంధర్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రచయిత మేడికొండ బాషకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**మానవపాడు, ఆగస్టు 25 (జనం సాక్షి)**
వనపర్తిలోని తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఐజ మండలం మేడికొండ బాషకు సోమవారం నాడు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ... బాగా చదువుతూ.. మంచి కవితలు రాస్తూ గొప్పపేరు ప్రత్యేకతలు తీసుకురావాలని,జీవితంలో ప్రజాక్షేత్రంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## కదిరే రాములు యాదవ్ తల్లిని పరామర్శించిన చిన్నారెడ్డి




**వనపర్తి టౌన్ ఆగస్టు 25 జనంసాక్షి**
వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ తల్లి అనారోగ్యానికి గురై వనపర్తి ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ,డాక్టర్లకు సూచించారు. అనారోగ్యం వచ్చి త్వరగా కోలుకుంటారని ధైర్యంగా ఉండాలని కదిరే రాముల యాదవ్ తల్లికి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు వాకిటి బాలరాజ్, సోషల్ మీడియా గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఐ కాలువకు గండి



**రేవల్లి ఆగస్టు 25 జనం సాక్షి :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామ సమీపంలో గల కెఎల్ఐ కాల్వకు గండిపడింది. గ్రామ సమీపంలోని కెఎల్ఐ కాలువ డి 06 దాటిన తర్వాత రామ సముద్రం చెరువు సమీపంలో గండి రోడ్డుకు అడ్డంగా పడడంతో రైతులు తమ పొలాలకు సాగునీటి కొరకు కాలువలో వేసుకున్న మోటార్ల దగ్గరకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గండిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## బిసి రిజర్వేషన్లు తెల్చాకే ఎన్నికలకు వెళ్ళాలి

**- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చాకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాగుడాకుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు.

## డంపింగ్ యార్డు పూడ్చివేత

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లక్ష్మీతాండ యువకులు**



**రేవల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)**
సెలవు దినాలలో ప్రభుత్వ డంపింగ్ యార్డును మట్టితో పూడ్చిన సంఘట నలో పీర్యా నాయక్ అనే వ్యక్తికి నోటీసులు ఇచ్చినట్లు గోపాలపేట ఎంపీడీఓ భవాని తెలిపారు. గోపాలపేట మండలంలోని బుద్దారం లక్ష్మీ తండా గ్రామం పంచాయతీలో గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం సర్వే నెంబర్ 590లోని భూమిని తహసీల్దార్ కేటాయించడం జరిగిందని ఎంపీడీఓ అన్నారు. ప్రభుత్వ గ్రామ పంచాయతీ ఆస్తి అయిన డంపింగ్ యార్డును ప్రభుత్వ సెలవు దినంలో ఆదివారం రోజు డంపింగ్ యార్డును అన్యకాంతం చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని దుర్వినియోగం చేస్తూ, ప్రజా ధనం వెచ్చించి నిర్మాణం చేసిన దానిని పీర్యా నాయక్ పూడ్చి వేశారన్నారు. ఇట్టి ఆస్తిని దుర్వినియోగం చేసి మట్టితో పూడ్చిన అతనికి నోటీసులు ఇచ్చామని త్వరలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.సోమవారం ప్రజావాణిలో వనపర్తి జిల్లా కలెక్టర్ కు బుద్దారం లక్ష్మీ తండా యువకులంతా కలసి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. అధికారులకు సైతం సమాచారం ఇవ్వకుండా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని తిరిగి డంపింగ్ యార్డును పునరుద్దరించాలన్నారు.

## శభాష్ వనపర్తి పోలీస్

**ప్రజలను మోసం చేస్తే తాటా తీస్తాం**
**సైబర్ మోసాలకు పాల్పడిన నేరస్తులు అరెస్టు**
**సైబర్ క్రైమ్, జిల్లా పోలీసు ఆద్వర్యంలో స్పెషల్ ఆపరేషన్**
**ముగ్గురు సైబర్ నేరగాళ్లు అరెస్ట్**
**సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండండి**
**వనపర్తి సీఐ కృష్ణయ్య**




**వనపర్తి క్రైమ్, ఆగస్టు 25 (జనంసాక్షి)**
సైబర్ మోసాలకు పాల్పడిన నేరస్తులను, సైబర్ క్రైమ్, జిల్లా పోలీసులు స్పెషల్ ఆపరేషన్ చేసి పట్టుకుని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలనగర్ చెందిన తొగట రాజు "ధని ఫైనాన్షియల్ లోన్ యాప్"లో మోసపోయానని వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ సతీష్, సైబర్ క్రైమ్ ఎస్సై రవిప్రకాష్ సిబ్బంది స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన దర్యాప్తు చేశారు. గత ఏడాది డిసెంబర్ 17న ఫేస్బుక్ యాప్లో "ధని ఫైనాన్షియల్ లోన్ యాప్" అనే ప్రకటనను గమనించి క్లిక్ చేయగా, మోసగాళ్లు ఫోన్ ద్వారా సంప్రదించారు. వారు తాము ధని ఫైనాన్స్ నుండి మాట్లాడుతున్నట్లు నమ్మబలికి రూ.3లక్షల లోన్ మంజూరైనట్లు తప్పుడు పత్రాలు పంపారు.



## నానో యూరియాతో పర్యవరణ పరిరక్షణ

**- పోషక విలువల సామర్థ్యం ఎక్కువ**
**- నేలకు, పంట కు మేలు**
**- గోపాల్ పేట్ మండల వ్యవసాయ విస్తరణ అధికారిని కరుణశ్రీ**

**రేవల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)**
రైతులు నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని గోపాల్ పేట్ మండల వ్యవసాయ విస్తరణాధికారిని కరుణ శ్రీ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని, పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా వలన కూడా అంతే ఉపయోగం ఉంటుందని అన్నారు.

## కార్మికుల సంఖ్య పెంచి ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు పనిభారం తగ్గించండి

**కార్మికులపై ఆసుపత్రి శానిటరీ అధికారుల వేధింపులు ఆపాలి**
**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఏ.రంగ అజ్మీరకి పారిశుద్ధ్య కార్మికుల సత్కారం సమస్యలపై వినతి పత్రం అందజేత**
**పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి. మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 25 (జనం సాక్షి):**



మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రంగా అజ్మీరకి సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో సూపరిండెంట్ ఛాంబర్‌లో పారిశుద్ధ్య, పేషెంట్ కేర్,సెక్యూరిటీ, సూపర్వైజర్ విభాగాల కార్మికులతో కలిసి శాలువలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి కార్మికుల సంఖ్య పెంచి పని భారం తగ్గించాలని,ఆస్పత్రి శానిటరీ అధికారుల వేధింపులు ఆపాలని కార్మికుల తదితర తక్షణ, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ:- మహబూబ్నగర్ జనరల్ ఆసుపత్రి 650 పథకాలకు ప్రభుత్వ అనుమతిలో ఉన్న శానిటేషన్ కి సంబంధించిన ఐహెచ్ఎఫ్ఎంఎస్ అనుమతులు మాత్రం కేవలం 453 పడకలకు మాత్రమే ఇచ్చి 2022 జులై 13వ తేదీన టెండర్లు ఎంపిక చేశారని గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఆసుపత్రిలో ఓపీలు, వార్డులు, ఆపరేషన్ థియేటర్స్ లాంటి అనేక విభాగాలు ఏర్పాటు చేశారని కానీ వీటి కనుగుణంగా మూడు సంవత్సరాలుగా ఒక్క కార్మికుని సంఖ్య కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా కార్మికులపై అదనపు పని భారం పడుతూ కార్మికులు అనారోగ్యాల పాలవుతూ మృత్యువాత పడుతున్నారని అన్నారు. శానిటరీ అధికారులు కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలాడుతున్నారని వీటిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ మూడు సంవత్సరాల కాలపరిమితి ముగిసిందని తక్షణమే కొత్త టెండర్ల ప్రక్రియ ప్రారంభించి కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూడా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అందడం లేదని అన్నారు. కార్మికుల ఎదుర్కొంటున్న తక్షణ దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యూనియన్ బ్రాంచ్ నేతలు కార్మికులు చెన్నయ్య,రంగయ్య, అంజి,రామకృష్ణ, దేవానంద్,యాదయ్య, భీమన్న, వెంకటన్న,నైసన్,రాజు శేఖర్,ప్రకాష్,గొండెలి యాదయ్య,మన్యం, పద్మ,నాగమ్మ,కవిత,లక్ష్మమ్మ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాప్ రెడ్డి జీవితమే ఆదర్శం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి**

## తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ



**వనపర్తి బ్యూరో ఆగస్టు 25 (జనంసాక్షి)**

సురవరం ప్రతాపరెడ్డిని ఆదర్శంగా తీసుకుని రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా ,స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నానని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ భాష సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గొప్పతనాన్ని, తన రచనలతో చాటి చెప్పి, గోల్కొండ పత్రిక సంపాదకుడిగా, కవిగా ,రచయితగా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యునిగా సేవలందించిన సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తకాన్ని పాలమూరు ప్రముఖ వైద్యుడు, ప్రజా సేవకుడు డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డికి అంకితం చేశారు. సురవరం ప్రతాపరెడ్డి , జిల్లెల మాధవరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుస్తక రచయిత ఆచార్య గంటా జలంధర్ రెడ్డి, జిల్లెల మాధవరెడ్డి కూతురు జిల్లెల శిల్పని శాలువా, షీల్డ్ తో సన్మానించారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ పత్రిక సంపదకునిగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా ప్రేరేకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడిగా, బహుభాష పండితునిగా సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ అనన్య మైనది అని అన్నారు. ఆంధ్ర కవి తెలంగాణ ప్రాంతంలో కవులు లేరని విమర్శిస్తే వారికి ధీటుగా సమాధానం ఇస్తూ 354 మంది కవులతో కూడిన గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని రాసి ఆంధ్ర కవికి సమాధానం ఇచ్చిన గొప్ప కవి సురవరం



ప్రతాపరెడ్డి అని కొనియాడారు. నిజాం రాజుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ అనేక రచనలు,పుస్తకాలు రచించారని అన్నారు. 1952 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురవరం ప్రతాపరెడ్డి నిలబడి సమీప ప్రత్యర్థి రామచంద్రారెడ్డి పై గెలిచి వనపర్తి నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యేగా విజయం సాధించారని గుర్తు చేశారు.మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన బూర్గుల రామకృష్ణ రావు అప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగారని తెలిపారు. 1955 లో సురవరం ప్రతాపరెడ్డి రచించిన ఆంధ్రులసాంఘిక చరిత్ర రచనకు కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు లభించిందన్నారు. తెలుగు జాతికి, తెలుగు భాషకు సురవరం ప్రతాప్ రెడ్డి చేసిన సేవలు గాను ప్రభుత్వం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం పెట్టి గౌరవించిందని తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డిని ఆదర్శంగా తీసుకుని రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా, స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నానని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో పేదలకు ఉచిత వైద్యం చేసిన మా అన్న మాధవరెడ్డి కి సురవరం ప్రతాపరెడ్డి జీవిత పుస్తకాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు డి కిరణ్ కుమార్, పలుస శంకర్ గౌడ్, విద్యావంతులు, వివిధ మండలాలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సర్కార్ లో సురవరం ప్రతాపరెడ్డి దక్కిన గొప్ప గౌరవం

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 25 జనంసాక్షి**

స్వేచ్ఛ రహిత,సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాపరెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఉన్న సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహానికి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పూలమాలవేసి నివాళు లర్పించారు. మాజీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, బంజారా గిరిజన విద్యార్థి సమైక రాష్ట్ర అధ్య క్షుడు శివ నాయక్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ నందిపేట తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శ్రీని వాస్ చారి, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీని అమలుచేయాలి

**గద్వాల నడిగడ్డ, మల్దకల్ ఆగస్టు 25 (జనంసాక్షి)**




ఆశా వర్కర్ లకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయు అనుబంధంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలతో పాటు, ఆశా వర్కర్స్ చేసిన పోరాటాల ఫలితంగా ఆశాలకు రూ.18000 ఫిక్స్ వేతనం ఇస్తామని,ఆశాల ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. ఆశాలకు యూనిఫామ్స్ ఇవ్వకుండా, పండుగ సెలవులు ఇవ్వకుండా,నెల ముగింపులోపు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయ చేతగాక ఆశాలకు పారితోషకాలు తగ్గించే ఆలోచనలు చేయడం నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న తమకు ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ వంటి ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని, కనీసం చనిపోతే మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఆశాలకు ఏఎన్ఎంలుగా పదోన్నతులు ఇవ్వకుండా కొత్తగా నియామకాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. యూనిఫామ్ ప్రభుత్వం ఇవ్వకపోతే, స్థానికంగా ఉన్న వైద్యాధికారులు మమ్మల్ని నివేదించడం ఏమిటని ప్రశ్నించారు. కావున ప్రభుత్వం తక్షణమే గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ ఆశాలు కాంతమ్మ,సరస్వతి,సుజాత, పద్మ, నర్సింగమ్మ,నాగ ప్రమీల,మాధవి మమత, చెన్నమ్మ,అబేదా,తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్‌లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 25(జనం సాక్షి)**

డబుల్ బెడ్ రూమ్ గృహాలకు సంబంధించిన పెండింగ్ పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేసి,ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల పనుల పురోగతిని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దాదర్ పల్లి వద్ద నిర్మితమైన 715 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు, పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున,వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి, అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు. అంతకుముందు ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డి.ఈ. కాశీనాథ్, పంచాయతీరాజ్ ఈ.ఈ. దామోదర్, విద్యుత్ శాఖ డి.ఈ.తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలు

**- సద్వినియోగం చేసుకోవాలన్న మండల వ్యవసాయ అధికారి**

**న్యాల్ కల్, ఆగస్టు 25, (జనం సాక్షి) :**



ఐదెకరాలోపున్న ఎస్సీ, ఎస్టీ,మహిళ రైతులకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై అమలు చేస్తున్న వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాయితీపై ఇదివరకు ఎలాంటి లబ్ధి పొందని రైతులకు గాను తాజాగా.. 2025 / 26 ఆర్థిక సంవత్సరానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటర్ తుంపర్లు, రోట వేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్, తదితర పరికరాలను 50 శాతం రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు వారి వారి క్లస్టర్ పరిధిలోని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ)కి దరఖాస్తు పత్రం, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి, తదితర జిరాక్స్ పత్రాలను అందజేయాలని ఏఓ తెలిపారు. మరిన్ని వివరాల కోసం నేరుగా మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో నేరుగా సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలను పరిశీలించిన అధికారుల బృందం

**న్యాల్ కల్, ఆగస్టు 25, (జనం సాక్షి) :**

హద్నూర్ ఎస్సై డి.సుజిత్, మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మలు మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎరువుల పంపిణీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రకాల ఎరువులను పంపిణీ చేస్తున్న సహకార సంఘం, డీసీఎంఎస్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు యూరియా బస్తాలను రైతులకు అందజేయాలని, నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తనిఖీ చేసిన అధికార బృందం విక్రయ కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించారు. సహకార సంఘం కార్యదర్శి బసవరాజ్, డీసీఎంఎస్ నిర్వాహకులు వెంకటేష్, రైతులు ఉన్నారు.





## కానిస్టేబుల్ సామికి ఘన సన్మానం

**చేర్యాల ఆగస్టు 25 (జనంసాక్షి) :** చెరువులో దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓ మహిళ ప్రాణాలను కాపాడిన చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాండ్ర స్వామిని సోమవారం చేర్యాల పోలీస్ స్టేషన్ లో సిపిఐ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ చేర్యాల పట్టణానికి చెందిన ఓ వివాహిత మహిళ కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఈనెల 19న చేర్యాల పెద్ద చెరువులోకి దూకి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో చెరువులో మునిగిపోతుండగా అటువైపు వాకింగ్ చేస్తూ వెళ్తున్న కానిస్టేబుల్ స్వామి వెంటనే చెరువులోకి ఈత కొట్టుకుంటూ వెళ్లి ఆ మహిళను ఒడ్డున చేర్పించి నిండు ప్రాణాన్ని కాపాడడం గొప్ప విషయమని అన్నారు. వారికి సిద్దిపేట సీపీ అనురాధ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు నగదు రివార్డు ప్రకటించడం అభినందనీయమని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై వేముల నవీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్రే నర్సిరెడ్డి, గూడెపు పెంటయ్య, శ్రీరాం మహేష్,కాంగ్రెస్ పట్టణ నాయకుడు బండి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## బీసీ సత్యాగ్రహ దీక్షలో నాయకులు



**శివ్వంపేట ఆగస్ట్ 25 జనంసాక్షి:**
జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు, శాసనమండలి మాజీ సభాపతి సిరికొండ మధుసూదనచారి లు కలిసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ లో చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు శివంపేట మండలం నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ లు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీసీ నాయకులతో తరలివెళ్లి బీసీల 42 రిజర్వేషన్ల సత్యాగ్రహ దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలిపీ దీక్షలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కౌడిపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి)**



మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో జాతీయ రహదారిపై ముందు వెళుతున్న బైకుని వెనుక నుంచి అతివేగంగా కారు వచ్చి బైకును ఢీకొనడంతో బైక్ నడుపుతున్న గుండ నరేష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలంకు చెందిన గుండ నరేష్, దీంతో నరేష్, అక్కడికక్కడే మరణించాడు. మృతి చెందిన నరేష్‌కు అదే గ్రామానికి చెందిన ప్రవలికతో ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. మృతునికి తండ్రి లేడు తల్లి గంగమ్మ, ఉన్నట్టు సమాచారం ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని 108 వాహనంలో నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

**శివ్వంపేట, ఆగస్ట్ 25 (జనంసాక్షి) :**
అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గుర్తించి, ఆ పంటలను సాగుచేసిన రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా కార్యదర్శి అశోక్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సోమవారం శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ షఫియోద్దిన్ ను కలిసి మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తాపేట గ్రామాలకు వెళ్లడానికి ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ కట్టపై బీటీ రోడ్డును నిర్మించి, సమస్యను పరిష్కరించాలన్నారు. ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాలతో పలు గ్రామాలలో ప్రధాన రహదారులు అడ్డంగా తెగిపోయి, రాకపోకలు నిలిచిపోయాయని, అలాగే కొన్ని ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, అదేవిధంగా భారీ వర్షాల వల్ల సాగు చేసిన పంటలు దెబ్బతిని నీటిలో మునిగి నష్టపోవడం జరిగిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని,




రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, మండల ఉపాధ్యక్షులు వినోద్, సీనియర్ నాయకులు దొంతికుంట నర్సారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు రాం రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించారని ఫిర్యాదు

**పడాలపల్లిలో 11 మందిపై కేసు అరెస్ట్ - స్వంత పూచీకతపై విడుదల**

**తూప్రాన్, ఆగస్టు, 25 (జనం సాక్షి):** తూప్రాన్ మున్సిపల్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించారనే ఆరోపణతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పడాలపల్లిలో తొలి మున్సిపల్ చైర్మన్ తమ్ముడు తాజా మాజీ కౌన్సిలర్ భర్త బొంది వెంకట్ గౌడ్ తోపాటు మరో పదిమంది పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం వారికి స్వంత పూచీకతపై బెయిల్ మంజూరు చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య పనులు కోసం, గ్రామ అభివృద్ధి కోసం కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే అక్రమ పోలీస్ కేసులా? అని ప్రశ్నించారు. రాజకీయ కక్షలతోనే అక్రమ పోలీస్ కేసు నమోదు చేశారని ఆరోపించారు. పడాలపల్లికి చెందిన కొందరు ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలో చేరే వారు నకిలీలు కాంగ్రెస్ పార్టీలో చేరి గజ్వేల్



మాజీ ఎమ్మెల్యే తుమ్ముంట నర్సారెడ్డికి కల్లబొల్లి మాటలు చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చి అక్రమంగా పోలీసు కేసులు బనాయించి వేధించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.

# దుకాణ సముదాయాలకు రీ టెండర్ వేయాలి

- బహిరంగ వేలం ద్వారా సముదాయాలను కేటాయించాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య డిమాండ

**జడ్చర్ల ఆగస్టు 25 (జనంసాక్షి):** జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయ ఎదురుగా కార్యాలయానికి చెందిన 6 దుకాణ సముదాయాలకు రీ టెండర్ వేసి, మార్పులు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయానికి చెందిన 6 దుకాణ సముదాయాలకు రీ టెండర్ వేసి, బహిరంగ వేలం ద్వారా కొత్తవారికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు నాయకులు తెలుగు సత్తయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయ దుకాణ సముదాయాలను అక్రమంగా ఒకరి పేరు మీద రెండు షాపులను తీసుకొని, ఎక్కువ రేటుకు మరొకరికి అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని, వ్యాపారాలు సజావుగా సాగించుకుంటూనే ప్రభుత్వానికి అద్దె సమయానికి చెల్లించకపోవడం వలన పలుమార్లు నోటీసులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని, దుకాణ సముదాయాలలో వ్యాపారాలు కొనసాగిస్తూ కరెంటు బిల్లులు కూడా కట్టలేక




పోతున్నారని, సబ్ లీస్ కు ఇచ్చిన దుకాణ సముదాయాలను రద్దు చేసి వెంటనే రీ టెండర్ ద్వారా బహిరంగంగా దుకాణ సముదాయాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భాగీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలని రైతు సంఘం ఆందోళన

**చేర్యాల ఆగస్టు 25 (జనంసాక్షి) :**
తెలంగాణలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో చేర్యాల రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. అనంతరం చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్, చేర్యాల మండల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఎరువుల కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎరువులు యూరియా బస్తాల కోట తగ్గించి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 4.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు ఎరువులు, యూరియా కోసం రోజుల తరబడి వేచి చూస్తున్నా రైతుల బాధలు కేంద్ర ప్రభుత్వం అర్థం కావడం లేదని వారు విమర్శించారు. రైతే రాజు అని చెప్పి



ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రైతులను మభ్యపెట్టి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గాడి తప్పిందన్నారు. సమయానికి పంట పొలాలకు ఎరువులు, యూరియా వెయ్యకపోతే రైతులకు తీవ్ర నష్టాలు వస్తాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతంగానికి ఎరువులు, యూరియా, విత్తనాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, గుడెపు సుదర్శన్,బీర్ల శ్రీనివాస్, అమరగొండ నరసింహులు, కిషన్, రాజయ్య, మల్లేశం, కనకయ్య రమేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో నిర్మాణరంగం

- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్, ఆగస్టు 25(జనం సాక్షి)** రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గం రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గ ధామంగా మారిందని.. పేద, మధ్యతరగతి నుండి సంపన్న వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో జేసీ కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో 4.7 ఎకరాల్లో నూతనంగా చేపట్టనున్న లావెండర్ స్కై హై రైజ్ అపార్ట్మెంట్స్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాలుష్యానికి చిరునా మాగా ఉండే పటాన్చెరు నేడు రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలుస్తోం దని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, సౌకర్యవ ంతంగా జీవించేలా నియోజకవర్గంలో పరిస్థితులు కల్పించామని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు. నియోజకవర్గంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రాజెక్టులు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపిటిసి నీనా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సంస్థ ఎండి గోపీచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని నివారిస్తాం: కార్పొరేటర్ పుష్ప



**అమీన్పూర్, ఆగస్టు 25 (జనం సాక్షి) :** రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 4,5,6 బ్లాక్‌లో నెలకొన్న నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం అని కార్పొరేటర్ పుష్ప తెలిపారు. సోమవారం ఆమె కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అందుకు ఆమె స్పందిస్తూ తనసొంత నిధులతో నీటి పంపకు మరమ్మత్తులు చేయిస్తా అని హామీ ఇచ్చారు. బస్తీలో ఉన్న మంచి నీటి సమస్య పరిష్కారానికి సంబంధిత జలమండలి అధికా రులతో మాట్లాడి నీటి సరఫరా సమయాన్ని పెంచాలని సూచించారు. రేషన్ కార్డు, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం అర్హులైన వారు జిహెచ్ఎంసి కార్యాల యంలో, మీ సేవ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారితో ఎస్ఎస్ కేశవులు, సిఎం మల్లేష్, బుల్ల అశోక్, బేగరి బాలరాజు, పుర్ర శ్రీను, ఎర్ర హన్మంతు, కృష్ణ, శ్రీకాంత్, మల్లికార్జున్, రమేష్, ప్రవీణ్, చంద్రకళ పాల్గొన్నారు.

## రేగోడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

**రేగోడ్, ఆగస్టు 25(జనంసాక్షి):** మండల కేంద్రమైన రేగోడు పోలీస్ స్టేషన్‌ను సోమవారం మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. పోలీసుల పనితీరు బాగుందని చెప్పారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల దారుల పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు విని పరిష్కరించేలా చూడాలని, పెండింగ్లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని డీఎస్పీ తెలిపారు. డీఎస్పీ తోపాటు అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి,రేగోడు ఎస్సై పోచయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అన్నాసాగర్ దర్గాలో మంత్రి ప్రార్థనలు

**జోగిపేట ఆగష్టు 25(జనం సాక్షి)** అందోలు మండల పరిధిలోని అన్నాసాగర్ వద్ద ప్రసిద్ధిగాంచిన దర్గాను సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహా దర్శించుకున్నారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆయన దర్గాకు విచ్చేయడంతో, దర్గా నిర్వహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్గాలోని గంధాలు సమర్పించి, చాదర్‌ను కప్పి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రి దర్గా పీఠాధిపతి హజ్రత్ ఖలీల్ ఆశీస్సులు తీసుకున్నారు.ఆయన వెంట రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ డెవిడ్, మాజీ కౌన్సిలర్‌లు ఎస్. సురేందర్‌గౌడ్, పి. ప్రవీణ్ కుమార్, పి.లక్ష్మణ్, చందర్, దుర్గేష్, శరత్‌బాబు, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశం, మైనార్టీ నాయకులు అబ్బాస్ అలీ, ఖాలీద్, నజీర్, సోహేల్, చోటు ఖాన్, నాయకులు రాజశేఖర్, రవి, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకులలో భద్రతను బలోపేతం చేయాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్లతో బ్యాంకుల భద్రతపై సమావేశాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బ్యాంక్ లలో భద్రత, సైబర్ నేరాలలో రీఫండ్ ప్రక్రియలో స్పందించవలసిన తీరు, సైబర్ మోసగాళ్ళ ఖాతాల ఓపెయింగ్‌లో తీసుకోవలసిన చర్యల గురించి బ్యాంకర్స్ తో చర్చించడం జరిగిందన్నారు. ప్రతి బ్యాంకులో ప్రధానంగా సిసిటీవి కెమెరాలు పనిచేసే విధంగా చూసు కోవాలని, సిసి కెమెరాలు సెన్సార్ మోషన్ ఉండే విధంగా చూడాలని, సెక్యూరిటీ అలారమ్స్ పనిచేస్తున్నాయ లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఆయుధాలు కలిగిన సిబ్బందిని సెక్యూరిటీ గా నియమించుకోవాలని అన్నారు. బ్యాంక్ నుండి పోలీసు స్టేషన్ ఎంత దూరంలో ఉందని, పోలీసు స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్స్ తదితర వివరాలను సిబ్బంది తెలుసుకొని ఉండాలని అన్నారు. తరుచూ సెక్యూరిటీ అడిట్స్ జరిగే విధంగా చూడాలని, ఆధునిక సాంకేతికతను కలిగిన సెన్సార్ లను బ్యాంక్ లలో అమర్చాలని, విలువైన సమాచారాన్ని అందరితో షేర్ చేయవద్దని సూచించారు. అత్యవసర సమయాలలో డైల్ 100 చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, వివిధ బ్యాంక్ లకు చెందిన సుమారు 100 మంది మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయ భీష్ముడు కిష్టారెడ్డి

ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

ఎమ్మెల్యేలు పట్లోళ్ల సంజీవరెడ్డి, తోట లక్ష్మీ కాంతారావు

**నారాయణఖేడ్ ఆగష్టు 25 (జనం సాక్షి) :** రాజకీయ భీష్ముడు దివంగత దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి అని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మం డలంలోని పంచగామ గ్రామంలో విగ్రహానికి పూలమాలలు లేచి నివాళులర్పించారు. అనంతరం అనురాధ కాలేజీలో కృష్టారెడ్డి విగ్రహం ఆవిష్కరిం చారు. పట్టణంలోని మహా ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి రాజకీయాలు ప్రారంభించి తొలుత సర్పంచ్ పదవి నుంచి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేగా గెలిచి, పిఎసి చైర్మెన్ గా సేవలు అందించారన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల గుండెల్లో అతని అభిమానాన్ని స్థిర స్థాయిలో నిలిచిపోయిన మహానేత అని అన్నారు. అతను చేసిన సేవలు ఏ గ్రామంలో చూచిన తనకంటూ ఒక పేరు తెచ్చుకున్న మహానేత ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ.. ప్రజల బాగోగులు ప్రజల సేవలు చేసిన నాయకులు ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు. నియోజకవర్గంలో అంచెలంచెలుగా అభివృద్ధి చేసిన ఘనత కిష్టారెడ్డి కే దక్కిందన్నారు. హిస్టరీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి అంతకుముందు స్వర్గీయ కృష్టారెడ్డి విగ్రహానికి పూలదండలేసి విగ్రహానికి నివాళులర్పించారు.






## ఇదేమి రాజనీతి

- యూరియా ఇయ్యనిది కేంద్రంలోని బిజెపి

ధర్నాలు చేసేటోళ్లు బీఆర్ఎస్

**శివ్వంపేట ఆగస్ట్ 25 జనంసాక్షి :** సందెట్లొ సడేమియా లాగా యూరియా కొరతను అడ్డం పెట్టుకొని ఈ ప్రాంతంలో ఉన్న బీఆర్ఎస్ వారు ధర్నాలకు దిగడం విడ్డూరంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య ఎదురైన తాను పరిష్కరిస్తానని, అన్ని విధాల వారికీ అండగా ఉంటానని చెప్పిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇటీవల యూరియా సమస్య ఉందని రైతులు శివ్వంపేట సహకార సంఘం కార్యాలయానికి వస్తే, ఈ ప్రాంత ఎమ్మెల్యే గా సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సింది పోయి వారిని రెచ్చగొట్టేలా రోడ్డుపై ఎలా కూర్చుంటారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ, బిజెపితో లోపాయికారి ఒప్పందం చేసుకొని యూరియా రాకుండా చేస్తే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతుల్లో వ్యతిరేకత పెరుగుతుందని ఒక కుటిల రాజనీతికి శ్రీకారం చుట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి, బీఆర్ఎస్ ఆడుతున్న రాజకీయ డ్రామాలో ఎవరు పావులు కావద్దని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్ ఇప్పటికే తెలంగాణకు 5 లక్షల మెట్రిక్ టన్నుల పైగా యూరియా ఇవ్వాల్సి ఉన్న అది ఇవ్వకపోవడంతోనే ఈ యూరియా సమస్య ఉత్పన్నమైనదని అన్నారు.



# రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి

















**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనం సాక్షి):** రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కి వినతిపత్రం సమర్పించిన అనంతరం కలెక్టరేట్ ముందు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి కమిషన్ డబ్బులు రాక ఆర్థికంగా డీలర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ పోషణతోపాటు,దుకాణం రెంట్, హమాలి చార్జీలు, చెల్లించలేక పోతున్నామని అన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఐదు నెలల కమిషన్ ఒకేసారి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 5000 గౌరవ వేతనం క్వింటాకు 300 రూపాయలు అమలు చేయాలని ఆయన కోరారు, రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,అజీమ్, బిక్షపతి,కాలేరు సుధాకర్, కృష్ణమూర్తి, రషీద్,సుజాతమ్మ, అశోక్, నవీన్ ,నర్సింలు,గోవర్ధన్ రెడ్డి తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

**రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి**

**మల్దకల్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని సోమవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు తహసీల్దార్ ఝాన్సీరాణికి రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీలర్లు సురేష్ బాబు, మనోహర్,తిమ్మారెడ్డి,ఎల్లప్ప, శివకేశ్వర్ రెడ్డి,నాయక్, తిప్పన్న నాయుడు,శెట్టి, వెంకట్రాంరెడ్డి,పాల్గొన్నారు.

**కమీషన్ విడుదల చేయాలి**

**రాజోలి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** రేషన్ డీలర్లకు బకాయి పడ్డ ఐదు నెలల కమిషన్ విడుదల చేయాలని మండల రేషన్ డీలర్లు తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ అంజయ్య, వెంకటేష్, మహేష్ రెడ్డి, ఓం ప్రకాష్, నర్సింహా పాల్గొన్నారు.

**మానవపాడులో రేషన్ డీలర్ల నిరసన**

**మానవపాడు, ఆగస్టు 25 (జనం సాక్షి) :** ఐదు నెలలుగా రేషన్ కమీషన్‌లు పడకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మానవపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జోషి శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు అయ్యన్న, కార్యదర్శి మద్దిలేటి, గజేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి**

**చిలప్ చేడ్,25ఆగస్టు జనంసాక్షి :** చిలప్ చేడ్ మండల రేషన్ డీలర్లకు గత ఐదు నెలల నుండి కమిషన్ రాక ఇబ్బంది పడుతున్నామని స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సింధుజ కు రేషన్ డీలర్ల తరపున మెమోరండం ఇవ్వడం జరిగిందని రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు అంతా గౌడ్ అన్నారు. మండల రేషన్ డీలర్ల కార్యదర్శి నాగరాజు, స్వామి గౌడ్,నాగిరెడ్డి, నరసింహారెడ్డి,జీవుల పాల్గొన్నారు.

**రేషన్ డీలర్‌ల కషన్ కోసం ఎమ్మార్వోకి వినతి**

**మొగుడంపల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి):** రాష్ట్రంలో వచ్చే ఆగస్టు వరకు పేదలకు పిడిఎస్ బియ్యం పంపిణీ చేసిన రేషన్ డీలర్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన కమిషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెల వరకే ప్రభుత్వం రేషన్ కమిషన్ అందజేసింది. ఏప్రిల్ నెల నుంచి ఇవ్వకపోగా, జూన్ నెలలో ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని అందిం చారు. మొగుడంపల్లి మండల అధ్యక్షుడు డి అంజన్న మాట్లాడారు. మండల ఎమ్మార్వో శ్రీనివాస్‌ను వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు డి అంజన్న, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేషు నాయక్ సెక్రెటరీ, నాగిరెడ్డి సెక్రటరీ, మాణిక్, మాహిక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాషామియా, చంద్రశేఖర్ పాటిల్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి**

**ఉప తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన రేషన్ డీలర్లు**

**శివ్వంపేట ఆగస్ట్ 25 జనంసాక్షి :** రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపుమేరకు మండల అధ్యక్షులు పాపయ్య చారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల చెందిన రేషన్ డీలర్లు వారి సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ షఫియోద్దిన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈరేషన్ డీలర్ల మండల అధ్యక్షులు, జిల్లా సలహాదారులు పాపయ్య చారి, ప్రధాన కార్యదర్శి గణేష్, గంగం శ్రీనివాస్ గుప్తా, మల్లికార్జున్ గుప్తా, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, పెంటయ్య గుప్తా, సుధాకర్ తదితరులు ఉన్నారు.

**రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి**

**అమరచింత, ఆగస్టు 25 (జనం సాక్షి)** సోమవారం అమరచింత మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఐదు నెలల కమిషన్ విడుదల చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రాములు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే రేషన్ షాపుల్లో గతంలో ఉన్న దొడ్డు బియ్యాన్ని షాపుల నుంచి గోదాములకు తరలించి సన్న బియ్యం పంపిణీ చేయాలని డీలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ,నరేష్ కృష్ణయ్య, గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి, ఆదం, భక్తరాజు, శాంతన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 25 (జనం సాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..

**ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (జనం సాక్షి):** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాస రావు, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (96) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం**

**-ప్రజావాణికి 72 దరఖాస్తుల స్వీకరణ**

**- జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 25(జనం సాక్షి)** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 72 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి అనంతరం చేనేత పెన్షన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు అందించే విధంగా పోస్టల్ శాఖ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని అమలు చేస్తూ, సోమవారము బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, సబ్ పోస్టుమాస్టర్ల 84 మందికి బయోమెట్రిక్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్లు కలెక్టర్ అందజేశారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా చేనేత పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

